# ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి

- దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం
- గ్రామగ్రామాన ఎంపీకి బ్రహ్మరథం పట్టిన ప్రజలు


దౌల్తాబాద్ మండలం గాజులపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, అక్టోబర్ 30: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండలం గాజులపల్లి, దొమ్మాట, ముత్యంపేట, సూరంపల్లి గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు బోనాలు, బతుకమ్మలు, డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మల్లన్నసాగర్ నిర్మాణంతో దుబ్బాక నియోజకవర్గంలో కరువు శాశ్వతంగా దూరమైందన్నారు. ఎర్రటి ఎండలో కూడా చెరువులు మత్తళ్లు దూకుతున్నాయన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు రూ. 16వేల రైతు బంధు ఇస్తామన్నారు. వచ్చేది మళ్లీ బీఆర్ఎస్సే అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లేనన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ సంధ్యారవీందర్, జడ్పీటీసీ రణం జ్యోతి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రహిమొద్దీన్, వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు అప్పవారి శ్రీనివాస్, పూజితావెంకట్‌రెడ్డి, అయ్యగారి నర్సింలు, మండల సీనియర్ నాయకులు దారా సత్యనారాయణ, నర్ర సత్యం, రాజేందర్, స్వామి, ఇప్ప దయాకర్, దండోర శివరాజ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు స్టీవాన్‌రెడ్డి ఉన్నారు.


సూరంపల్లిలో డప్పు దరువు వేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి. దొమ్మాటలో ఎంపీని ఎత్తుకున్న కార్యకర్తలు

## ఎంపీ ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయం


దుబ్బాక, అక్టోబర్ 30: ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మున్సిపల్ చైర్పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం దుబ్బాక పట్టణంలోని పలు వార్డుల్లో మహిళా కౌన్సిలర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఓటర్లకు వివరించారు. దుబ్బాక అభివృద్ధి మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. బీజేపీ నేత రఘునందన్‌ను నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మ రజిత, దేవుని లలిత, సులోచన, రాజవ్వ, మీన పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 30: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు శ్రీరామ రక్షగా దోహదం చేస్తాయని బీఆర్ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, పార్టీ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బోయ శ్రీనివాస్ అన్నారు. సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని కూడవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కూడవెల్లి గ్రామానికి చెందిన బీజేపీ నేతలు ఎమ్మ అజయ్, అభినాష్, విజయ్, ఎనగంటి అఖిల్, నవీన్, అఖిల్, హరీశ్, కోర్ల నరేశ్, చెరుకు ప్రవీణ్, సాదుల అరుణ్, రజినీకాంత్, తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

## దుండగుడిని కఠినంగా శిక్షించాలి

మిరుదొడ్డి, అక్టోబర్ 30: రాజకీయంగా సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఎదుర్కోలేక కత్తితో ఎంపీపై దాడి చేయడం హేయమైన చర్య అని మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, బీఆర్ఎస్ మిరుదొడ్డి టౌన్ శాఖ అధ్యక్షుడు ధర్మారం బాబు, ధర్మారం ఎంపీటీసీ చెప్యాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ధర్మారం మల్లయ్య, గొల్ల రాములు, రాధాకృష్ణ ఆరోపించారు. దాడిని నిరసిస్తూ మిరుదొడ్డి పట్టణంలో ఆందోళన చేపట్టి విలేకరులతో మాట్లాడారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసి గాయపర్చిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దార మల్లయ్య, ఎల్ములు శేఖర్, ఎర్రొల్ల ఎల్లయ్య, గొట్టం స్వామి, నక్క సాయి కుమార్, ఎల్ముల స్వామి, సాన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


మిరుదొడ్డిలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# దుబ్బాకలో నిరసన జ్వాల


ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ దుబ్బాకలో బీఆర్ఎస్ నేతల నిరసన

దుబ్బాక, అక్టోబర్ 30: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్న ఘటనపై బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు భగ్గుమన్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ముమ్మాటికి రాజకీయ కుట్రేనని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితుడితోపాటు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీలు, రోడ్లపై బైఠాయించి నిరసన చేపట్టారు. దుబ్బాక పట్టణం, అక్బర్‌పేట-భూంపల్లి, మిరుదొడ్డి, రాయపోల్, దౌల్తాబాద్, చేగుంట, నార్సింగ్ మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. దుబ్బాకలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ తీశారు. బస్టాండు ఎదుట బైఠాయించి ఎమ్మెల్యే రఘునందన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్‌లో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆస యాదగిరి, స్వామి, రాజలింగంగౌడ్, ఖలీల్, దేవరాజ్ పాల్గొన్నారు.

**హైదరాబాద్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు**

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి హత్యాయత్నానికి గురైన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు , అభిమానులు భారీ సంఖ్యలో వాహనాల్లో గజ్వేల్‌కు, హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మంగళవారం దుబ్బాక నియోజకవర్గం బంద్‌కు పిలుపునిచ్చారు.

# సూరంపల్లిలో బీఆర్ఎస్ నేతల ఆందోళన

రాయపోల్, అక్టోబర్ 30: ఓటమి భయంతోనే ప్రతిపక్ష పార్టీలు హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దుబ్బాకలో ఓటమి భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ప్రతిపక్షాలకు ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సూరంపల్లి గ్రామంలో శాంతియుతంగా ప్రచారం చేస్తుంటే ఏకంగా ఎంపీపై హత్యాయత్నం జరగడం దారుణమని, ప్రజలు ఎన్నికల్లో ఆ పార్టీలను భూస్థాపితం చేస్తారని పేర్కొన్నారు.


సూరంపల్లిలో రోడ్డుపై ఆందోళన చేస్తున్న నాయకులు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి


అధికారులకు పలు సూచనలిస్తున్న కలెక్టర్ పీజే పాటిల్

హుస్నాబాద్, అక్టోబర్ 30: శాసనసభ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ముగిసేంత వరకు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, నామినేషన్ల స్వీకరణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని హుస్నాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్‌షాలోమ్‌తో పాటు ఇతర ఎన్నికల అధికారులకు కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ సూచించారు. సోమవారం హుస్నాబాద్ ఐవోసీ భవనంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంతో పాటు టీఎస్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల నిబంధనల గురించి వివరించారు. మోడల్ స్కూల్ మైదానంలో ఉన్న ముళ్లపొదలు, రాళ్లురప్పలు తొలగించి చదును చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అనంతరం కేంద్ర బలగాల గార్డులతో మాట్లాడారు. డ్యూటీ వివరాలు, గార్డ్స్ అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్ విజిట్ రిజిస్టర్, కమిషనరింగ్ గది, రిజర్వ్ స్ట్రాంగ్‌రూమ్, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూమ్, మెటీరియల్ రూమ్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఏసీపీ సతీశ్, సీఐ ఎర్రల కిరణ్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎస్ఐ తోట మహేశ్ పాల్గొన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 30: ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సిద్దిపేట కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 1950 ఫిర్యాదుల టోల్ ఫ్రీ నంబర్, ఎలక్షన్ చెక్‌పోస్ట్‌ల్లో సీసీ కెమెరాల ద్వారా జరుగుతున్న మానిటరింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ శాసనసభ ఎన్నికలు నిర్వహించేందుకు మానిటరింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈడీఎం ఆనందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు సంయమనం పాటించాలి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 30: దుబ్బాక నియోజకవర్గంలో దౌల్తాబాద్ మండలంలోని సూరంపల్లి గ్రామంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి ఘటనలో విచారణ కొనసాగుతున్నదని.. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తెలిపారు. దుబ్బాకలో జరిగిన పలు సంఘటనలపై సోమవారం సిద్దిపేట కమిషనరేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన ఘటనపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని, నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామన్నారు. సాంకేతికంగా అన్ని ఆధారాలు సేకరిస్తామన్నారు. సోషల్ మీడియాలో అనవసర పోస్టులు పెట్టి ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దాడి జరిగిన అనంతరం సోషల్ మీడియాలో నవీన్ అనే వ్యక్తి అభ్యంతరకర పోస్ట్ చేయడంతో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..

తొగుట, అక్టోబర్ 30: బీజేపీకి యువ నాయకులు షాక్ ఇచ్చారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు వ్యవహారం నచ్చక, తొగుట మండల యువ నాయకులు బీజేపీకి బైబై చెప్పి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తుక్కాపూర్‌కు చెందిన నెవూరి కరుణాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేటకు చెందిన బీరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరెడ్ల నరేందర్‌రెడ్డి, బండారుపల్లికి చెందిన నీరటి యాదగిరి, రాజుకుమార్, మర్పడగ రాజు, రాజశేఖర్ తదితరులు ఆదివారం రాత్రి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొమల కొమురయ్య, రైతు బంధు సమితి అధ్యక్షుడు బోధనం కనకయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, చెరుకు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు చిలువేరి రాంరెడ్డి, పాల లక్ష్మణ్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, సూతారి రమేశ్ పాల్గొన్నారు.


కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు